విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:214 | volume: 1, Issue:214 | మంగళవారం 03 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## భారత్ కెనడా సంబంధాలకు కొత్త ఊపు



**-ప్రధాని కార్నీ తొలి భారత పర్యటన....**
**-ద్వైపాక్షిక బంధాలకు కొత్త శక్తి....**
**-ప్రజల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం....**

**న్యూఢిల్లీ:** భారతదేశానికి కెనడా ప్రధాని మార్క్ కార్నీ తొలి పర్యటనకు రావడం పట్ల భారత్ ఆనందం వ్యక్తం చేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇది భారత్–కెనడా సంబంధాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ప్రధాని కార్నీ ప్రజా జీవితంలో సాధించిన విజయాలు ప్రేరణాత్మకమని మోదీ పేర్కొన్నారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే ముందు నుంచే ఆయన సాధించిన అనుభవం, నాయకత్వ నైపుణ్యం ప్రశంసనీయమని అన్నారు. తమ మొదటి సమావేశం నుంచే రెండు దేశాల మధ్య స్నేహబంధానికి కొత్త ఉత్సాహం, పరస్పర విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చలు సాగాయని మోదీ వెల్లడించారు. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, సాంకేతికత వంటి రంగాల్లో సహకారం విస్తరించాలనే దిశగా చర్చలు జరిగాయని సమాచారం. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలనే సంకల్పాన్ని ఇరు నేతలు వ్యక్తం చేశారు. భారత్–కెనడా స్నేహబంధం ప్రజల అభివృద్ధి, శాంతి, స్థిరత్వానికి దోహదపడేలా ముందుకు తీసుకెళ్లాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత సన్నిహిత సహకారంతో సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తామని తెలిపారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



**వికారాబాద్:** లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీను దేశ ప్రధాని పీఠంపై చూడడమే తమ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వికారాబాద్‌లో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దేశం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వాటిని సమర్థంగా ఎదుర్కొనే నాయకత్వం అవసరమని రేవంత్ పేర్కొన్నారు. ఆ బాధ్యతను నిర్వర్తించగల సామర్థ్యం రాహుల్ గాంధీకి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాల కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, ప్రజల సమస్యలను ఎత్తిచూపాలని సూచించారు. ప్రజా జీవితంలో తాను ఎప్పుడూ పైరవీలు చేయలేదని రేవంత్ స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై గళం విప్పినందుకు తనపై అనేక కేసులు నమోదయ్యాయని గుర్తుచేసుకున్నారు. ఆదివారం కూడా కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. గత 19 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో జడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. పార్టీ పదవులు నిర్వహిస్తూ, ఎమ్మెల్యేగా అనుభవం సంతరించుకున్నానని వివరించారు. తనపై పరువు నష్టం దావాలు, కేసులు పెట్టినా వెనక్కి తగ్గలేదని రేవంత్ అన్నారు. దేశ సమస్యలపై రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఐదేళ్ల కృషి ఫలితంగానే రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా నిలిచారని చెప్పారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలంటే రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

## కిష్త్వార్‌లో భద్రతా సమీక్ష



**కిష్త్వార్:** వైట్ నైట్ కార్ప్స్ ప్రధానాధికారి మరియు సీఐఎఫ్ డెల్టా ప్రధానాధికారి కిష్త్వార్ ప్రాంతాన్ని సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. కొనసాగుతున్న ఉగ్రవాద వ్యతిరేక చర్యలను మరింత తీవ్రతరం చేయాలని ఆదేశించారు. భూభాగంలో శాంతి, స్థిరత్వం కోసం సమగ్ర కార్యాచరణ అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డెల్టా ఫోర్స్ సిబ్బంది అంకితభావం, చురుకైన కార్యాచరణ, విధి నిర్వహణలో కట్టుబాటును ప్రశంసించారు. ప్రతి స్థాయిలో ఉన్న సైనికులు అప్రమత్తంగా, ముందస్తు దృష్టితో, లక్ష్యసాధనపై కేంద్రీకృతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి చర్యలో అత్యున్నత ప్రొఫెషనల్ ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అంతర్భాగ ప్రాంతాల్లో అప్రమత్తతే విజయానికి మార్గమని స్పష్టం చేశారు. దృఢ సంకల్పం, చురుకైన ఆధిపత్యం, నిరంతర చర్యల ద్వారా శాశ్వత శాంతి, భద్రత సాధ్యమవుతాయని పేర్కొన్నారు. "మేము సేవ చేస్తాం, మేము రక్షిస్తాం" అనే నినాదంతో భద్రతా దళాలు తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నాయని తెలిపారు.

## కార్యాచరణ, లోజిస్టిక్స్‌పై సమగ్ర అవగాహన



**ముంబై:** భారత భూసేన సైన్యాధిపతి ఉపేంద్ర ద్వివేది మహారాష్ట్ర, గుజరాత్, గోవా ప్రాంత ప్రధాన కార్యాలయాన్ని ముంబైలో సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాచరణ లోజిస్టిక్స్, శిక్షణ వ్యవస్థ, పరిపాలనా సిద్ధత వంటి అంశాలపై అధికారుల నుంచి సమగ్ర అవగాహన పొందారు. మారుతున్న పరిస్థితుల్లో సైనిక దళాల సిద్ధత, సమర్థ నిర్వహణపై ప్రత్యేకంగా సమీక్షించారు. వెనుక ప్రాంత భద్రతను బలోపేతం చేయడంలో ఆ ఏర్పాట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని సైన్యాధిపతి అభిప్రాయపడ్డారు. సమగ్ర లోజిస్టిక్స్ వ్యవస్థ, సైన్యం–పౌర యంత్రాంగాల మధ్య సమన్వయం సాఫీగా కొనసాగడం వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కోగలమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా సన్నద్ధత పెంపు అవసరమని సూచించారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలందించిన నలుగురు సైనిక సిబ్బందికి తక్షణ ప్రశంస పత్రాలను అందజేశారు. అన్ని హోదాల్లో ఉన్న సిబ్బంది ప్రొఫెషనల్ దృక్పథం, కట్టుబాటు అభినందనీయం అని కొనియాడారు. కార్యాచరణలో సమగ్ర కమాండ్ వ్యవస్థ, బలమైన మద్దతు వ్యవస్థలు ఉన్నప్పుడే సైనిక ప్రతిభా ప్రమాణాలు నిలకడగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# యుద్ధ కల్లోలం
# అట్టుడుకుతున్న అరబ్ దేశాలు

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జాయింట్ ఆపరేషన్‌తో పశ్చిమాసియా అట్టుడుకుతున్నది. తొలిదాడిలోనే ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీసహా కీలక నేతలను మట్టుబెట్టగా.. తాజాగా ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఎయిర్ స్ట్రైక్స్ చేశాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి చేయగా.. కీలక నేత మృతి చెందారు. మరోవైపు తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ దాడులు తీవ్రతరం చేసింది. దీంతో మిడిల్ ఈస్ట్‌లో మినీ వరల్డ్ వార్ జరుగుతున్నది. దాడులు ప్రతి దాడులతో సోమవారం మూడోరోజు పశ్చిమాసియాలో హైటెన్షన్ నెలకొన్నది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్, మిసైల్స్‌తో దాడికి పాల్పడింది. ఈ ప్రాంతంలో దట్టంగా పొగ అలముకున్నది. బాంబు పేలుళ్లు, అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్ల సైరన్లతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. అలాగే, సౌదీ అరేబియాలోని అతిపెద్ద రిఫైనరీ అయిన అరామ్‌కోపై ఇరాన్ షాహెద్–136 డ్రోన్‌తో అటాక్ చేసింది.. దీంతో ఆ కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగి.. చమురు ఉత్పత్తిపై ఎఫెక్ట్ పడింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో విరుచుకుపడింది. ఆ దేశంలో 3 అమెరికా జెట్‌ఫైటర్స్ నేలకూలాయి. -బహ్రెయిన్‌లోని సల్మాన్ పోర్ట్‌పైనా ఇరాన్ దాడి చేసింది. దుబాయ్, దోహాలోనూ భారీ పేలుళ్లకు పాల్పడింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో చమురు నౌకపై అటాక్ చేయగా.. ఓ ఇండియన్ మృతి చెందారు. అమెరికా ఎయిర్ బేస్‌లే లక్ష్యంగా గంట గంటకూ బాంబుల మోతలు మోగిస్తున్నది. ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం, ఎయిర్‌ఫోర్స్ కమాండర్ హెడ్‌క్వార్టర్స్‌ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్టు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కోర్ ప్రకటించింది. ఆ సమయంలో కార్యాలయంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఉన్నారా? లేదా? అనే విషయంపై సందిగ్ధం నెలకొన్నది. ఇదిలా ఉండగా.. యుద్ధం మరో 4 నుంచి 5 వారాలపాటు జరగొచ్చని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. తమ సైనికుల మృతికి ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని ఇరాన్ తేల్చిచెప్పింది. ఆరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి..సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కోపై ఇరాన్ దాడి చేసింది. రాస్ తనురాలో ఉన్న ఈ రిఫైనరీపై ఇరాన్ షాహెద్–136 డ్రోన్‌తో విరుచుకుపడ్డట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో ఆ రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. మరోవైపు తాము రెండు డ్రోన్లను కూల్చివేసినట్లు సౌదీ రక్షణ శాఖ వెల్లడించింది. తమ భూభాగాన్ని ఇరాన్‌పై దాడులకు ఉపయోగించనివ్వబోమని స్పష్టం చేసినప్పటికీ, ఆ దేశం దాడులు చేయడంపై సౌదీ తీవ్రంగా మండిపడింది. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్..యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతున్నదంటూ వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. ఈ మేరకు నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ 'ఎక్స్' వేదికగా స్పష్టత ఇచ్చారు. యుద్ధం విషయంలో అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదన్నారు. ఈ దాడులను తాము మొదలుపెట్టలేదని, ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారని మండిపడ్డారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రణరంగంగా మారిన గల్ఫ్..యూఎస్ ఎయిర్ బేస్‌లే లక్ష్యంగా ఇరాన్ దాడులకు దిగడంతో గల్ఫ్ దేశాలన్నీ రణరంగంగా మారాయి. బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో ఇరాన్ అటాక్ చేసింది. దీంతో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానికులు ఇంటర్నేషనల్ మీడియాకు వెల్లడించారు. యుద్ధ ప్రభావంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ విమానాశ్రయాన్ని గంటల తరబడి మూసివేశారు.



# కళాకారుల హక్కుల కోసం పోరాటానికి సిద్ధం...

**-ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 02** అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు , ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని కళాకారుల సమస్యలపై ఈరోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజానాట్య మండలి కళా కారులు అనేక సంవత్స రాలుగా గుర్తింపు లేకుండా , సరైన పారితోషికం లేకుండా , సామాజిక భద్రతా హామీలు లేకుండా దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని , కళాకారుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవ లంబించడం తాగదని , ప్రభుత్వ కార్యక్రమాల్లో కళాకారులను ఉపయోగించు కుంటూ , తరువాత వారికి కనీస గౌరవ వేతనం కూడా ఇవ్వకపోవడం అన్యాయం అని , వెంటనే ప్రతి కళా కారునికి గుర్తింపు కార్డు జారీ చేసి , కనీస పారితోషికాన్ని చట్టబద్ధం చేయాలని ప్రమాద బీమా , ఆరోగ్య బీమా , పెన్షన్ వంటి భద్రతా పథకాలు తక్షణమే అమలు చేయాలని , జిల్లా కేంద్రంలో ప్రత్యేక సాంస్కృతిక భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్య దర్శి యానాల దామోదర్ రెడ్డి , ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ. 6 వేలు పెన్షన్ ఇవ్వాలని , సంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని , దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో వృత్తి కళాకారులకు ప్రదర్శన అవకాసం కల్పించాలని , వృత్తి కళాకారులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని , యువతను సాంస్కృతిక రంగంలోకి ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటా యించాలని , మా న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే , తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు , ర్యాలీలు , ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణ పోరాట అమరవీరులకు ఘన నివాళులు

**-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలకు శ్రద్ధాంజలి....**

**గంభీరావుపేట మండలం మార్చి 2 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరకుటం తిరుపతి ఆధ్వర్యంలో మాదిగల అమరవీరుల సంస్కరణ దినోత్సవం భాగంగా ఎస్సీ వర్గీకరణ పోరాటంలో హౌసులు బాసిన అమరులు కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి అపోరాటంలో ఎంతోమంది అమరులై వారి త్యాగాలు వెలకట్టలేనివి రాజ్యాంగ పొలాలను జనాభా ప్రాతిపదిక న ప్రతి ఒక్కరికి చెందాలని పోరాటం చేసిన అమరుల త్యాగాలు మరువలేను అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్కుటం తిరుపతి ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ పరశురాములు దేవయ్య లక్ష్మణ్ వెంకటేష్ శ్యామ్ రామ్ శ్రీకాంత్ బాలరాజు మహేష్ సుధాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు



## ఎండాకాలంలో కరెంట్ కష్టాలకు ముందస్తూ చెక్

**-డీటీఆర్ పక్కన ఉన్న ఎర్థింగ్ కీ నీళ్లు పోస్తున్న విద్యుత్ అధికారులు....**

**బెజ్జంకి,మార్చి 2(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఎండాకాలంలో గ్రామ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలకు అంతరాయం లేకుండా చూసేందుకుగాను,విద్యుత్ శాఖ పై అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ అధికంగా వాడే అవకాశాలు ఎక్కువగా వాడుతారనే దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులు సింగల్ పేస్ డి టి ఆర్ దగ్గర ఉండే ఎర్థింగ్ కీ గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో నీళ్లను పోయడం జరిగింది. ఈ సందర్భంగా గుగ్గిళ్ల గ్రామ జూనియర్ లైన్ మెన్ మేడిపల్లి నరేష్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ లా దగ్గర ఏదైనా సమస్యలు ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలని,రాబోయే ఎండాకాలంలో విద్యుత్ కోతలు లేకుండా చూసేందుకు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సహాయపడతాయనీ తెలిపారు. అనంతరం గుగ్గిల గ్రామంలోని 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ లోనీ ఎత్తింగ్ లలో కూడా నీళ్లని పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్ మెన్ నరేష్, సబ్ స్టేషన్ ఆపరేటర్ ఆంజనేయులు, గుగ్గిళ్ళ గ్రామ పంచాయతీ కారాబార్ కొంకటి అశోక్,పంచాయితీ కార్మికులు శ్రీనివాస్,సుమన్ పాల్గొన్నారు.






## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు..

**శంకరపట్నం:మార్చి02(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు,నాయకులు గౌడిశాల ప్రవీణ్ యువజన కాంగ్రెస్ నాయకులు హిసామోద్దీన్,షారుక్,గండికోట రవి,చల్లా రాజ్ కుమార్,నూనె శ్రీకాంత్,పాంద్రాల మహేష్,కనకం మహేష్,కృష్ణ కాంత్,భూమ ప్రవీణ్,యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.




## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**మధిర మార్చి 2( మన వార్త):**రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.

# బుద్ధవనం కు తరలి వెళ్లిన బుద్ధిష్ట్ సొసైటీ




**జహీరాబాద్, మార్చి 2 (మన వార్త):** జహీరాబాద్ బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు, సారనాథ్ బుద్ధ విహార్ బూచనెల్లి సభ్యులు మార్చి 2 ఉదయం 4 గంటలకు బుద్ధవనం నాగార్జున సాగర్ కు బయలు దేరి వెళ్లారు. కర్ణాటక రాష్ట్రం కలబుర్గి లో గల సిద్ధార్థ బుద్ధ విహార్ (స్వర్ణ భూమి) నుండి, నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు 400 కిలోమీటర్లు కొనసాగిన ధమ్మ పాదయాత్ర మార్చి 1 న ముగిసింది. ఈ సందర్భంగా 2 న జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనడానికి జహీరాబాద్ నుండి బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు, అంబేద్కరిస్టులు, సామాజిక ఉద్యమకారులు సోమవారం ఉదయం స్త్రీ, పురుషులు తరలి వెళ్ళారు.

# మహిళల స్వరంతో గ్రామాభివృద్ధికి దిశా నిర్దేశం..

**-ఇల్లంతకుంట ప్రత్యేక మహిళా గ్రామసభలో మౌలిక వసతులు,ఉపాధిపై విస్తృత చర్చ...**

**ఇల్లంతకుంట,మార్చి 02 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. మహిళా శక్తి చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ మహిళలు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు మార్గదర్శకులని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి మహిళ అవగాహన పెంపొందించుకుని అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కుట్టు యంత్ర శిక్షణ,పశుపోషణ,చిన్నతరహా వ్యాపారాలు,ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు,ఉపాధి హామీ పనులు వంటి అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామసభలో తాగునీరు,పారిశుధ్యం,వీధిదీపాలు,డ్రైనేజీ వ్యవస్థ,విద్యా మరియు ఆరోగ్య సదుపాయాల మెరుగుదలపై మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,జీపీఓ కవిత,ఏఎన్ఎం సుహాసిని,ఎస్‌జిహెచ్ ఆడిట్ సీఆర్పీ మౌనిక,ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ,వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత,రేగుల కార్తీక్,ఎర్రోజు దీపిక,మామిడి సుశీల,మామిడి శ్రీనివాస్,చేరాల వంశీకృష్ణ,రాకం సుమన్,కొట్టే ప్రమీల,అంతటి శ్రీకాంత్,కునబోయిన ఎల్లవ్వ,కునబోయిన రఘు,మహిళా సంఘాల నాయకులు,అంగన్వాడీ సిబ్బంది,గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# ఈనెల 28న నేషనల్ లోక్ అదాలత్




**-రాజీమార్గమే రాజమార్గం: ఎస్సై శేఖర్ రెడ్డి....**

**శంకరపట్నం:మార్చి02(మనవార్త ప్రతినిధి)** ఈనెల 28న హుజురాబాద్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న రాజీ పడదగిన కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించుకునేందుకు ఇదే మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు,ట్రాఫిక్ కేసులు,చిన్నపాటి వివాదాలు,ఎక్సైజ్ కేసులు,కుటుంబ విభేదాలు,ఆస్తి తగాదాలు వంటి అంశాల్లో రాజీకి సాధ్యమయ్యే కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చన్నారు. తద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. ఇరు పక్షాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కావున మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శేఖర్ రెడ్డి కోరారు.

## తెలంగాణ గురుకుల పాఠశాల పోచంపాడ్ ను సందర్శిచి న తెలంగాణ గురుకుల కమిటీ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 2** నిజామాబాద్ జిల్లా తెలంగాణ గురుకుల పేరెంట్స్ కమిటీ తెలంగాణ గురుకుల పాఠశాల పోచంపాడ్. ను సందర్శించిన తెలంగాణ గురుకుల అసోసియేషన్ కమిటీ అక్కడ మంచి చెడులు విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ మేడంతో మరియు అక్కడ ఉన్న సిబ్బందితో అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది . ఏది ఏమైనా పిల్లలకు మంచి విద్యను అందించాలని మంచి భోజనాలు ఉండేలా చూడాలని పిల్లలకు అక్కడ ఎలాంటి ఇబ్బందులు కాకుండా విద్యార్థులను చూసుకోవాలని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాల ల జిల్లా అధ్యక్షులు నక్క రాజేందర్,ఉపాధ్యక్షులు లింగంపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి నట్ట భావన్న,చిట్యాల రవిశంకర్,మంద ప్రభాకర్, పవన్ ళ్యాణ్. మరియు పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు శేఖర్ పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులు




**-సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఐదుగురు అవార్డులు సాధించడమైనది....**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మర్చి 2**నిజామాబాద్ అంబేద్కర్ భవన్ లో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్లింగ్ బీహూపోటీలలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన 5గురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించడమైనది. పాఠశాలకు చెందిన యం. మేఘన (6వ తరగతి ), సి. హెచ్. స్వేచ్ఛ (3వ తరగతి )లు బెస్ట్ పర్ ఫార్మర్ అవార్డులను సాధించగా, వి.క్షేత్ర (1వ తరగతి ), ఇఫ్ర ఫిర్ దోస్ (3వ తరగతి ), కె. ప్రణీత( 4వ తరగతి )లు రైజింగ్ స్టార్ ప్రోత్సాహక బహుమతులను ముఖ్య అతిథి గిరిరాజ్ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దండు స్వామి, గౌరవ అతిథులు తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వి. రమణ చారీ ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమకాలిన సమాజంలో ఇంగ్లీష్ భాష ప్రవీణ్యము అత్యంత అవశ్యమని విద్యార్థులు బాల్యం నుండియే ఇంగ్లీష్ భాష నేర్చుకొనుటకు ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం వల్ల స్థానికంగా మరియు అంతర్జాతీయంగా విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. నేటి పరస్పర అనుసంధాన ప్రపంచంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ యొక్క ప్రాముఖ్యత మరింత ఎక్కువగా ఉంది. సాంస్కృతిక మరియు భౌగోళిక అంతరాల మధ్య అంతరాన్ని పూడ్చుడానికి ఇది ఒక వారధిగా పనిచేస్తుందని, బలమైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ కలిగి ఉండటం వ్యక్తిగత సంబంధాలను పెంచడమే కాకుండా వృత్తిపరమైన మెరుగైన అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేస్తూ ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ మేనేజింగ్ డైరెక్టర్ యం. సతీష్ బాబు, సీఈఓ యం. హరిచరణ్ ప్రతినిధిలు సెల్వ కుమార్, మారుతి, వినాయక్ లు పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, అంకింత్ లు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు 89వ జయంతి

## ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ



**ఇల్లంతకుంట,మార్చి 02 ( మన వార్త ప్రతినిధి ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య,పసుల వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని పలు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ధన్వవాడ గ్రామ సర్పంచ్‌గా రాజకీయ జీవితం ప్రారంభించిన శ్రీపాద రావు మంథని నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు. పార్టీ రాజకీయాల్లోనూ, ప్రజా జీవితంలోనూ మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్న ఆయనను అజాతశత్రువుగా పిలిచేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,మైనార్టీ మండల అధ్యక్షుడు జమాల్,సోషల్ మీడియా అధ్యక్షుడు కాసుపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అందజేసిన ఉపసర్పంచ్



**శంకరపట్నం:మార్చి02(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలంలోని నూతన గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాచర్ల రాజయ్య కుటుంబ సభ్యులను గ్రామ ఉపసర్పంచ్ శనిగరపు అంజి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి ఉదారత చాటుకున్నాడు.ఆయన వెంట కార్యకర్తలు ఉన్నారు.

## వాణినికేతన్ హైస్కూల్‌లో ముందస్తు హోలీ సంబరాలు..



**-రంగుల కేరింతల మధ్య విద్యార్థుల ఉత్సాహం...**

**ఇల్లంతకుంట,మార్చి 02 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో సోమవారం ఒకరికొకరు రంగులు పులుముకుని అభినందనలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే వారి జీవితాలు సప్తవర్ణ శోభితాలు అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రాజు,సంతోష్,తిరుపతి,రమేష్,రాజు,సుమంగళి,శోభారాణి,మహాలక్ష్మి,లావణ్య,సునంద,మౌనిక,కళ్యాణి,స్వాతి,రేణుక,జలజ,శాంత,పద్మ,రేణుక,సునీత,షమీమా లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీతో బీర్ల ఆయిలయ్య కుంటుంబ సభ్యులు...




**-మదిలో మధురమైన సన్నివేశం రాహుల్ గాంధీతో ఫోటో...**
**-భావి భారత ప్రధాని రాహుల్ గాంధీతో ప్రభుత్వ విప్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి మార్చి 02** వికారాబాద్ హరిత రిసార్ట్ లో జరుగుతున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సంఘటన్ సృజన్ అభియాన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ అగ్రనేత భావి ప్రధాని రాహుల్ గాంధీని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీతో బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులు కలిసి గుర్తుగా ఫోటో దిగారు. ఈ భేటీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం, భవిష్యత్ రాజకీయ పరిణామాలు , ప్రజా సేవలో నాయకుల పాత్ర వంటి అంశాలపై సానుకూల చర్చలు జరిగినట్లు సమాచారం.

## మండల విద్యాధికారిని ఘనంగా సన్మానించిన ఎస్టీయూ టీఎస్ నాయకులు...



**చిన్న శంకరంపేట మార్చి 2 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం పేట మండల విద్యాధికారిగా భాద్యతలు స్వీకరించిన దీప్ల రాథోడ్ ను STU TS రాష్ట్రో పాద్యాయ సంఘం తెలంగాణ మండల శాఖ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో నూతన మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ మాట్లాడుతూ నిరంతరం అన్ని పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సంఘం తరపున STU జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ సంఘం అన్ని వేళలా మంచి వైపే ఉంటుందని సమస్యల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.తదుపరి పోచయ్య, శివప్రసాద్, లు మాట్లాడుతూ సంఘం తప్పు చేయని ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని, తప్పు చేసిన వారు ఎవరికైనా శిక్ష పడేలా వ్యవహరిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమం లో STU జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సతీష్, కోశాధికారి శివ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పోచయ్య, శివప్రసాద్, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు శివ, నాగరాజు, వేణు మాధవ్, శ్రీకాంత్, సమియుద్దిన్, వినయ్,హనుమంతు,సంతోష్,బాలరాజు, రతన్,బాలరాజు,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ సంబరాలను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరుపుకున్నారు



**ఎల్లారెడ్డిపేట మార్చి 2 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ఈరోజు హోలీ పండుగ సంబరాలను అత్యంత ఘనంగా డీజే చప్పుళ్లతో ఆటపాటలతో రంగులు జల్లుతూ హోలీ పండుగ సంబరాలను జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్, పొన్నాల వెంకటరెడ్డి మరియు పాలకవర్గం వీరితోపాటు మాజీ ఉపసర్పంచ్ పాశం దేవరెడ్డి మాజీ ఉపసర్పంచ్ దేవయ్య యాదవ్ పార్టీ దేవయ్య కాసుల రాము తీగల ప్రకాష్ గోగురి శ్రీనివాస్ రెడ్డి పొన్నవేని రాజు యాదవ్ కొండ నరసయ్య గౌడ్ కొండ పర్ష గౌడ్ కొండ సాయి పిల్లి రవి కమలాకర్ అందే బాబు అందే సహమెల్ అందే చంద్రం బైరి తిరుపతిరెడ్డి దాసరి పవన్ మరియు వీరితోపాటు గ్రామస్తులు హోలీ పండుగ సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉంది అని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఇలా అన్నారు

## సర్పంచ్ ఎలక్షన్లో శ్రమించిన వీడియోగ్రాఫర్లకు డబ్బులు చెల్లించాలి



**ఎల్కతుర్తి మార్చి02 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా సర్పంచ్ ఎలక్షన్లో వీడియోగ్రాఫర్లుగా పనిచేసిన ఎస్ ఎస్ టి మరియు ఎఫ్ ఎస్ టి వీడియోగ్రాఫర్లకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడం పట్ల వారు బాధితులయ్యారు. ఎలక్షన్లు ముగిసి మూడు నెలలు గడుస్తున్నా, వివిధ మండల పరిషత్ కార్యాలయం మరియు ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.ఎలక్షన్ బడ్జెట్ ఇంకా రాలేదని ఆఫీసర్లు చెబుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సర్పంచ్ ఎలక్షన్లో చేసిన వీడియోగ్రాఫర్లకు డబ్బులు చెల్లించాలని వారు కోరుతున్నారు.ఈ విషయాన్ని సోమవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ గారికి మరియు అడిషనల్ కలెక్టర్ గారికి రాతపూర్వకంగా రాసి మా బాధలను వివరించడం జరిగింది. ఇకనైనా సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎంపీ ఓ, వివిధ మండలాలలోని ఎంపీడీవోలు వీడియోగ్రాఫర్ల డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.లేనియెడల కలెక్టరేట్ ముట్టడి చేసి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ ఎలక్షన్ వీడియోగ్రాఫర్లు కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి. దామెర. ధర్మసాగర్. ఆత్మకూర్. కమలాపూర్. పరకాల. వేలేరు. భీమదేవరపల్లి. మండలాల వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు

## దండేపల్లి గ్రామంలో 2వ అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ



**ఎల్కతుర్తి, మార్చ్ 2 మన వార్త ప్రతినిధి** దండేపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా 2వ అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణానికి ఈరోజు ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ గొలిపెల్లి సంపత్ గారు అధ్యక్షత వహించి భూమి పూజ నిర్వహించారు. మంత్రి గారి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి దిశగా ఈ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్కతుర్తి ఏఎంసీ చైర్మన్ సుఖినే సంతాజీ గారు, ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు అలిగేటి ఇంద్రసేన రెడ్డి గారు, భావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్ గారు, ఉప సర్పంచ్ శనిగరపు సందీప్ గారు, ప్రజా నిర్మాణ శాఖ ఏఈ ఉమామహేశ్వర్ గారు, పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి అఖిల గారు హాజరయ్యారు.అలాగే దండేపల్లి గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలోని చిన్నారుల అభ్యాసం, పోషకాహార సదుపాయాల మెరుగుదలకు ఈ అంగన్వాడీ భవనం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

# రైతులనాదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం...



**-రోడ్డెక్కిన రైతన్నలు రాస్తారోకో మహా ధర్నా...**
**-హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం...**
**-రైతుల ద్రోహి రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డ రైతన్నలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 03** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో రైతు మహా ధర్నా రాస్తా రోకో కార్యక్రమం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయిందని , యాసంగి పంట కు సకాలంలో యూరియా సరఫరా చేయకుండా యాప్ ద్వారా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పంట పెట్టుబడి సాయం కింద రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల ద్రోహి అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు , బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్ , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి , చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ భల్గూరి మధుసూదన్ రెడ్డి , సర్పంచులు పడాల వెంకటేశ్వర్లు , తోటకూరి శంకరయ్య , కంకల లలిత , కిష్టయ్య , ర్యాకల సంతోష శ్రీనువాస్ , నాగెల్లి గిరిజ , రమేష్ గౌడ్ , కొండూరి దానమ్మ , సత్యనారాయణ గౌడ్, నాయకులుడఅబ్బగాని వెంకట్ గౌడ్ , మద్ది బుచ్చి రెడ్డి , చిందం మల్లికార్జున్ , సుబ్బూరు రమేష్ , రాసాల మల్లేశం , నోముల మహేందర్ రెడ్డి , అంకర్ల మురళి , చిన్నం పాండు , కడమంచి ప్రభాకర్, మట్ట ధనుంజయ్య , చింతల శంకర్ గౌడ్ , సుధాకర్ నాయక్, సాబాన్కార్ వెంకటేష్ , కూనూరు ఆంజనేయులు , పడమటి జైపాల్ రెడ్డి , జిట్టా లక్ష్మా రెడ్డి , చింతల వెంకట్ రెడ్డి , ఎలిమినేటి విఠల్ రెడ్డి , షేర్ ఖాన్ , పోల ప్రవీణ్ , పిన్నింటి మధు రెడ్డి చింతల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు....



**చిన్న శంకరంపేట మార్చి 2 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ తో పాటు యువకులు పెద్ద ఎత్తున గ్రామంలోని పలు వీధులలో తిరుగుతూ రంగులు చాల్లుతూ ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ సంబరాలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరం కలిసి హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగిందని, గ్రామ ప్రజలు సంతోషంగా అందరు కలిసి పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

## గుండె పగిలి రాలి పోయిన మరో శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుడు



**పెబ్బేరు.మార్చి02(మనవార్త ప్రతినిధి)**నాలుగు దశాబ్దాలుగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుడు జీవో 98 ప్రకారం ఉద్యోగం కోసం పోరాటం చేస్తూ. ప్రభుత్వాలునిర్లక్ష్యం వల్ల ఇక ఉద్యోగం రాధేమోనన్న బెంగతో గుండె పగిలి చనిపోయిన సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది.శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపులో ఇల్లు భూములు కోల్పోయిన వారి కోసం జీవో నెంబర్ 98 ద్వారా ఉద్యోగాలు కల్పించాలని జీవో ప్రకారం పైగేరి కురుమన్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీనికోసం పోరాటంలో భాగంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆరు నెలలు నిరంతరం నిరవధిక రిలే దీక్షలు చేయడమే కాకుండా.రంగాపూర్ నుండి జాతీయ రహదారి దిగ్బంధనంలో పాల్గొనటమే కాకుండా, రాష్ట్ర సచివాలయంలో మంత్రులను ఐఏఎస్ అధికారులను నిరంతరం కలుస్తూ జీవో 98 ప్రకారం ఉద్యోగాల సాధన కోసం తీవ్రంగా శ్రమించాడు తన వయసు మించిపోతుందని, ఇటు టిఆర్ఎస్ అటు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా తమను నిర్లక్ష్యం చేస్తున్నాయని నిరంతరం క్షోభ పడుతూ సోమవారం రోజు తెల్లవారుజామున గుండె పగిలి మరణించాడు. ఈ వార్త తెలిసిన మూడు తాలూకాల నిరుద్యోగ నిర్వాసితులు పెద్ద ఎత్తున గుమ్మడం గ్రామానికి చేరుకొని, కురుమన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసిత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం



**-సీసీ కెమెరాలు ఉంటే నేరాలు జరగకుండా అదుపులో ఉంటాయి....**

**రాయపోల్, మార్చి 03 మన వార్త:** సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన నాలుగు కమ్యూనిటీ సీసీ కెమెరాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ టౌన్ సీఐ రవి కుమార్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి గ్రామ సర్పంచ్ మద్ద గీత ప్రవీణ్, విపిఓ బి. ప్రేమరాజ్, ఏఎస్ఐలు హాజరై సీసీ కెమెరాలను ఆవిష్కరించారు.గ్రామ సర్పంచ్ మద్దా గీతా ప్రవీణ్, ఉప సర్పంచ్, మంకిడి స్వామి, వార్డు సభ్యులు, దాతలు, గ్రామ ప్రజల సమక్షంలో కార్యక్రమం జరిగింది.గ్రామంలో భద్రతా పరిరక్షణను బలోపేతం చేయడం, చోరీలు, ఇతర అనైతిక చర్యలను అరికట్టడం లక్ష్యంగా ఈ కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, భద్రతా వ్యవస్థ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని.. ప్రతీ గ్రామంలో ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరాలు జరగవని వారు పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మందితో సమానమని. అంత టెక్నాలజీని వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బేగంపేట గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రాయపోల్ మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని పేర్కొన్నారు.

## కోతుల బెడదతో బాధపడుతున్న గ్రామస్తులకు విముక్తి కలిగించిన సర్పంచ్ కొండా రమేష్ గౌడ్



**ఎల్లారెడ్డిపేట మార్చి:02 (మన వార్తా ప్రతినిధి)** గత కొంతకాలంగా కోతలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు అందరూ కలిసి సర్పంచ్ కుండ రమేష్ గౌడ్ కు చెప్పడంతో వెంటనే స్పందించే సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ కోతులు పట్టే వాళ్ళని పిలిపించి గ్రామంలో కోతులతో పంటలు కానీ ఇండ్లపై పెంకులను ఊడదీస్తూ మరియు వీధి వెంబడ వెళ్లేవాలను బెదిరిస్తూ చిన్న పిల్లలపై దాడి చేస్తూ ఎంతో మందిని కరిచి హాస్పిటల్ పాలు చేసిన కోతులను పట్టించడం ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గొల్లపల్లిలో ఎక్కడైనా కోతులు ఉంటే నా దృష్టికి తీసుకొచ్చినట్లైతే వాటిని వెంబడే పట్టించి సురక్షితమైన అడవిలో వదిలివేయడం జరుగుతుందని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఇలా అన్నారు ఇట్టి కార్యక్రమంలో పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల వెంకటరెడ్డి మంత్రి శ్రీనివాస్ రెడ్డి బైరి తిరుపతిరెడ్డి కొండ నరసయ్య కాసుల రాము కొండ హర్ష గౌడ్ హందే సురేష్ దాసరి సతీష్ పాటి దేవయ్య మాజీ ఉపసర్పంచ్ వెన్జర్ల దేవయ్య, పాశం దేవరెడ్డి అంతే బాలయ్య దేవరాజు,మరియు వీరితోపాటు గ్రామస్తులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ మల్లాడి రామ్ రెడ్డి





**వెంకటాపూర్ రామప్ప మార్చ్ 2 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ .Dr,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు,,వెంకటాపూర్(రామప్ప)మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో నూతన జజ రోడ్లు మరియు డ్రైనేజీలు పనులను ప్రారంభించగా,,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన పంచాయితీరాజ్ రాష్ట్ర డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి,TPCC ప్రధాన కార్యదర్శి మల్లాడి.రాంరెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగ సర్పంచ్-పెండేల.అశోక్,ఉప సర్పంచ్-రాగుల.రవి,మాజీ సర్పంచ్-తుమ్మేటి.రాజిరెడ్డి,మాజీ MPP-బుర్ర.సమ్మయ్య మరియు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా సోదరీమణులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# 21 రోజుల దీక్ష ప్రభుత్వం ఎక్కడ..?



**ఇల్లంతకుంట,మార్చి 02 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రంగనాయకసాగర్ 11/6 కాలువ అసంపూర్తి పనులను పూర్తి చేయాలని రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 21వ రోజుకు చేరుకుంది.మూడు వారాలుగా రైతులు దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.దీక్షకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు.ఇల్లంతకుంట,తంగళ్ళపల్లి మండలాలకు చెందిన 12 గ్రామాల రైతులు 21 రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు,ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.11/6 కాలువ పనులు పూర్తయితే సుమారు 10 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని,కాలువ నీరు వస్తుందనే నమ్మకంతో అనేకమంది రైతులు ఇప్పటికే పంటలు సాగు చేశారని తెలిపారు.ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉండగా నీటి ఎద్దడి ప్రారంభమైందని ఆందోళన వ్యక్తం చేశారు.దీక్షా స్థలం వద్ద కేవలం 100 మీటర్ల దూరంలో మోటార్ల సహాయంతో తాత్కాలికంగా నీటిని పంపింగ్ చేస్తే అవతలి కాలువలోకి నీరు చేరుతుందని,దీంతో వరి సహా ఇతర పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చని చెప్పారు.ప్రభుత్వం తక్షణమే తన ఖర్చుతో తాత్కాలిక పంపింగ్ సిస్టంను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అసంపూర్తి పనులను పూర్తి చేయాలని,లేనిపక్షంలో రైతుల ఆగ్రహం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బత్తిని సాయి గౌడ్,దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,పినికాశి అనిల్,రైతులు కరికె నవీన్,అమ్ములు అశోక్,పయ్యావుల బాలయ్య,పలుమారు రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి



**ఎలారెడ్డి పేట మార్చి 02 : ( మన వార్తా ప్రతినిధి )**ఎల్లారెడ్డి పేట మండలం కోరుట్లపేట గ్రామంలో రేవంత్ రెడ్డి మిత్ర మండలి అధ్యక్షులు గూడ విజయ రెడ్డి సోదరులు కోరుట్ల పేట ఉపసర్పంచ్ గూడ నారాయణ రెడ్డి ద్వితీయ కుమారుడు నూతన వధువరులు శ్రావణ్ రెడ్డి-శ్రావణి ల ను సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు, నిండునూరేళ్ళు చిలుకా గోరింక ల కళకాలం కలిసి జీవించాలని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఏఎం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ పడిగెల రవి గుప్తా, తిమ్మాపురం ఉపసర్పంచ్ దేవేందర్ విశ్వనాథం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

### జర్నలిస్ట్ రహిం బాయి కి కంటి ఆపరేషన్ చేయించి కృతజ్ఞత చాటుకున్న " మల్లు గారి "



**ఎల్లారెడ్డిపేట మార్చి 02 : (మన వార్తా ప్రతినిధి)** కంటి వ్యాధితో బాధపడుతున్న ఓ జర్నలిస్టు మిత్రునికి కంటి ఆపరేషన్ చేయించి ఓ ప్రజా ప్రతినిధి కృతజ్ఞత చాటుకున్నారు, చాలా కాలంగా కంటి వ్యాధి తో బాధపడుతున్న ఓ జర్నలిస్టు మిత్రుడు ఆర్థిక పరిస్థితి బాగు లేక కంటి ఆపరేషన్ అత్యవసరమైనప్పటికీ చేయించుకోలేకపోయాడు ఈ విషయం తెలుసుకున్న గంభీరావుపేట గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ ఆమే భర్త నర్సయ్య వెంటనే స్పందించి ఎల్లారెడ్డి పేట ముడల కేంద్రంలోని ఆశ్వీణి ఆసుపత్రి మేనిజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి, డాక్టర్ అబినయ్ ల వద్దకు సోమవారం రహీం ను తీసుకువెళ్లి మాట్లాడి పరీక్షలు చేయించారు , అనంతరం కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ స్పందన కంటి కి ఆపరేషన్ ను సక్సెస్ చేశారు, ఆపదలో ఉన్న వారికి ఆప్తునిగా దగ్గర ఉండి నర్సయ్య, గంభీరావుపేట మండల ఎస్ ఎస్ కేబుల్ విలేఖరి రహీం బాయి కి కంటి ఆపరేషన్ చేయించి నందుకు రహింతో పాటు అతని కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట జర్నలిస్ట్ లు అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి సత్యనారాయణ స్వామికి డాక్టర్ అభినయ్ కి కంటి వైద్య నిపుణురాలు స్పందనకు నర్సయ్య సార్ కు కృతజ్ఞతలు తెలిపారు,

## యాదాద్రి జిల్లాలో మాదక ద్రవ్యాల కేసు నమోదు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన జిల్లా ప్రతినిధి మార్చి 02** జిల్లా నిషేధ & ఎక్సైజ్ అధికారి ఎం. విష్ణు మూర్తి పర్య వేక్షణలో జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందం. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు కలిగివేతను అరి కట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బి. రాధాకృష్ణన్ నాయకత్వంలో హెడ్ కానిస్టేబుల్ జి. శ్రీనివాస్ , కానిస్టేబుల్ కె. సురేష్ , కానిస్టేబుల్ బి. దుర్గయ్యలతో కూడిన బృందం పీర్ల గుట్ట (ప్రెసిడెన్షియల్ స్కూల్), గ్రామం సైదాపూర్ , యాదగిరి గుట్ట మండలం ఈ ప్రాంతం అలేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తున్న నేపథ్యంలో టాస్క్ ఫోర్ట్ బృందం తనిఖీలు చేపట్టింది. విశ్వస నీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీలలో ఘటనాస్థలిలో అను మానాస్పదంగా ఉన్న వ్యక్తులను గమనించగా , వారు అధికారులను గుర్తించిన వెంటనే రాత్రి చీకటి పరిస్థితిని ఉపయోగించుకొని ఘటనాస్థలం నుండి పారిపోయారు. చీకటి , భౌ గోళిక పరిస్థితుల కారణంగా వారిని వెంటనే అదుపులోకి తీసుకోవడం సాధ్యపడలేదు.అయితే , ఘటనాస్థలిలో వదిలివెళ్లిన క్రింది వస్తువులను బృందం స్వాధీన పరచుకోవడం జరిగింది. స్వాధీనం చేసిన వస్తువులు: 60 గ్రాములు డ్రై గంజాయి , రెండు TG30 7828 , TS08 KF 0466 గల మోటార్ వైకిళ్లను స్వాధీనం చేసిన మాదకద్రవ్యాలు మరియు వాహనాలను చట్టప్రకారం జప్తు చేసి , నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం 1985 ప్రకారం కేసు నమోదు చేయబడింది. నిందితులు గుర్తింపు , అరెస్టు కోసం విస్తృత గాలింపు చర్యలు ప్రారంభించబడ్డాయి. సంబంధిత పోలీస్ స్టేషన్ తో సమన్వయం చేసుకొని దర్యాప్తు కొనసాగుతుంది. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిషేధ & ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. ప్రజలు ఇటువంటి అక్రమ కార్య కలాపాలపై సమాచారం అందించి శాఖకు సహకరించ వలసిందిగా కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయి.

## జిలుగుమాడు గ్రామ యూత్ ఆధ్వర్యంలో 1 & 8 వార్డ్ కౌన్సిలర్లకు ఘన సత్కారం



**మధిర మార్చి2( మన వార్త):**ఈరోజు మధిర పట్టణంలో ఒకటో వార్డు జిలుగుమాడు గ్రామ రాజీవ్ గాంధీ సెంటర్, మధిర మున్సిపాలిటీలో ఎన్నికలలో గెలుపొందిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు రజిని, దంపతులకు 1వ వార్డు కౌన్సిలర్ శిరీష వెంకటరవి దంపతులకు జిలుగుమాడు గ్రామ పెద్దలు మరియు యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైఎస్ చైర్మన్ కోన ధని కుమార్, హాజరయ్యారు ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మరియుమున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ, మల్లు భట్టి విక్రమార్క, అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించారని ప్రజల ఆశలను వమ్ము చేయకుండా డివిజన్లో సమస్యలను పరిష్కరించడానికి, అవసరమైతే మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి రాజకీయాలకు అతీతంగా డివిజన్లను అభివృద్ధి చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలి...**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు మార్చి 2 మనవార్త** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 14, ఇందిరమ్మ ఇండ్లు 14,పెన్షన్ 14, ఉద్యోగల కల్పన 04, ఇతర శాఖలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం,పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు.దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇళ్లను వెంటనే మిగతా పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తయిన ఇండ్లను వారానికి 10 చొప్పున గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు,మండలాల తహసీల్దార్లు,ఎంపీడీవోలు, ఎంపిఓ లు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మొలంగూర్ మిద్దెగోడల లోపల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు:మోరె గణేష్....**

**శంకరపట్నం:మార్చి02(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని చరిత్ర కలిగిన 15 ఫీట్ల ఎత్తు గల మిద్దె గోడల లోపల భాగంలో 2 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమణ దారులు కబ్జా చేశారని అట్టి భూమిని ప్రభుత్వం,గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించవలసిందిగా టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.క్రీస్తుశకం 1461 కి సంబంధించిన మిద్దె గోడల లోపలి స్థలం పెరడి నెంబర్ 42 కు సంబంధించిన ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లయితే గ్రామపంచాయతీ అవసరాల రీత్యా నూతన గ్రామపంచాయతీ భవనం,వీవో కార్యాలయాలు,గ్రంథాలయం,షటిల్ కోర్ట్,వాలీబాల్ కోర్ట్,వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మరెన్నో విధాలుగా ఉపయోగపడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో క్లబ్ నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికీ స్థలం లేక రద్దు అయిందని,ఇప్పుడు కూడా వీవో కార్యాలయాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని స్థలం లేక రద్దు అయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఇట్టి భూమిని కబ్జాదారుల నుండి కాపాడి ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఫిర్యాదు పత్రాన్ని పూర్తిగా చదివిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పూర్తిస్థాయిలో ప్రత్యేక విచారణ జరిపి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చినట్లు మోరె గణేష్ తెలిపారు.

## ఆదర్శ విద్యాలయంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**శ్రీరంగాపురం మార్చి 2 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం పాఠశాలలో సోమవారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.మంచి బోధనోపకరణాలతో ఆకర్షనీయంగా బోధన నిర్వహించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.ఒక్కరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుశాంత్ చంద్ర,డీఈఓగా చైత్ర ప్రియ,ఎంఈఓగా శ్రీ గణేష్ బాధ్యతలు నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రతిభ కనబరిచిన నూతన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్,ఉపాధ్యాయులు భరత్,బీనా కృష్ణ,ప్రభావతి,సేచినా,పుష్పలత,రాధమ్మ,పార్వతి,అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ: మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్




**కల్వకుర్తి.మార్చి 2. మన వార్తా ప్రతినిధి** కర్తాల్ మండల ప్రజలకు రంగుల పండుగ హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు.మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ కోరుకున్నారు.

## 19వ డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచిపోనున్న డాక్టర్ స్వప్న

**-19వ డివిజన్ గర్భిణీలకు ఉచిత డెలివరీ ప్రకటించిన కార్పొరేటర్ డాక్టర్ స్వప్న...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 2( మన వార్తా ప్రతినిధి )**కొత్తగూడెంలో ప్రముఖ డాక్టర్లుగా డాక్టర్ స్వప్న డాక్టర్ శంకర్ నాయకులు ప్రజలందరికీ సుపరిచితులే సేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి 19వ డివిజన్ నుండి మొట్టమొదటి కార్పొరేటర్ గా ఘనవిజయం సాధించి డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో దూసుకు వెళ్తున్న కార్పొరేటర్ స్వప్న మరో అడుగు ముందుకు వేసి 19వ డివిజన్ గర్భిణీ స్త్రీలకు ఉచిత డెలివరీ ప్రకటించి తండా డివిజన్ వాసుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేతావత్ స్వప్న.



కొత్తగూడెం విద్యానగర్ మెయిన్ రోడ్డు లో న్యూ లైఫ్ హాస్పిటల్ నందు 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతవత్ స్వప్న భూక్య వెన్నెల అనే చిట్టి రామవరం తండ గ్రామస్తురాలకి ఉచితంగా డెలివరీ చేసినారు. ఈ సందర్భంగా 19వ డివిజన్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా డెలివరీ చేయబడుతుందని ఉచితంగా చేసే సేవలను 19వ డివిజన్లో ఉన్న గర్భిణీ స్త్రీలు అందరూ ఉపయోగించుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ స్వప్న శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేసినారు.

## ఉద్యమకారుల కోరకు గాంధీ మార్గంలోనే ఉద్యమిస్తున్నాం...

**-ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 02** తెలంగాణ ఉద్యమాన్ని అన్ని మార్గాలలో చేశామని , తెగించి కొట్లాడిన ఉద్యమ కారులందరు నేడు గాంధీజీ మార్గములోనే ఉద్య మిస్తున్నారని.. ఉద్యమ కారులకు ఇచ్చిన హామిలు వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ కోరారు.సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన "నిరసన దీక్ష"లో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం రావడానికి ధర్నాలు , రైల్ రోకోలు చేశామని , ఉద్యమకారులకు కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలము , రూ. 30,000 పెన్షన్ , ఆరోగ్య కార్డు ఇవ్వాలని అంతవరకు గాంధి మార్గములోనే మా ప్రయాణం కొనసాగుతుందని , సిఎం రేవంత్ రెడ్డి మరోసారి ఆలోచించి నిర్ణయిం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు మధు , డి.ఎస్. మాణిక్యమ్మ , గొర్ల లక్ష్మణ్ , గోపరాజు గణేష్ , మంతపురం వినోద్ కుమార్ , సుధాకర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్...**

**కల్వకుర్తి మార్చి 2 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలుఅందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు. సోమవారం కౌన్సిలర్ లతో కలిసి పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు. అదే విధంగా ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయలను పెంచాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు,కుడుముల చంద్రకాంత్ రెడ్డి,గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు,చిన్న, నాయకులుమబ్బుసాయిలు,రావుల కేశవులు,పంబళ్లకుమార్,బంగారి,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, ఏనుగొండ నరేందర్, కృష్ణ, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఎస్ హౌసింగ్ కాలనీలో అభివృద్ధి పనులపై పాదయాత్ర

**-కాంశిపురం కాలనీ నూతన కమిటీకి అభినందనలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 2 మన వార్త :** అల్వాల్ పరిధి లోని మచ్చ బొల్లారం డివిజన్ ఎం ఈ ఎస్ హౌసింగ్ కాలనీలో ఆర్డబ్ల్యూఏ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 & 191 ఇన్చార్జి రాజ్ జితేందర్ నాథ్ పర్యటించారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించారు. పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఏ సభ్యులు కె. చంద్రశేఖర్ రెడ్డి (అధ్యక్షుడు), రాజి రెడ్డి, రమేష్, బాల్ రెడ్డి, సుబ్బారావు, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మా రెడ్డి, ప్రతాప్, శంకర్, సుజాత, భాను, దివ్య, శ్వేత, లత, రాధ, సరస్వతి, హరిత తదితరులు పాల్గొన్నారు. కాశీపురం కాలనీ లో నూతనంగా ఎన్నికైన ఆర్డబ్ల్యూఏ కమిటీ సభ్యులను రాజ్ జితేందర్ నాథ్ అభినందించారు. మహిపాల్ రెడ్డి (అధ్యక్షుడు), ఎ. అరుణ్ కుమార్ రెడ్డి (జనరల్ సెక్రటరీ), సంతోష్, దేవేందర్ రెడ్డి, సాయి బాబా, ప్రభాకర్లను సన్మానించి తన శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నవీన్, వెంకటేష్, స్వామి, సందీప్ రెడ్డి, వెంకట్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.



## హోలీ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలి

**-గుగ్గిళ్ల గ్రామ ఉపసర్పంచ్ దుగ్యానీ లావణ్య -మోహన్ ....**

**బెజ్జంకి, మార్చి 2(మన వార్త ప్రతినిధి)**రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామ ఉపసర్పంచ్ దుగ్యానీ లావణ్య మోహన్ గ్రామ ప్రజలకు ముందస్తుగా గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సౌహార్దానికి, సోదరభావానికి ప్రతీక అని,గ్రామ ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని,పర్యావరణ హిత హోలీ చర్మం మరియు కళ్లకు హాని చేసే రసాయనిక రంగులను కాకుండా,సహజ సిద్ధమైన రంగులను మాత్రమే వాడాలనీ తెలిపారు.



## మృతుడు కొండపల్లి రమేష్ సన్నాఫ్ రామచంద్రం కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన కల్వకుర్తి మాజీ చైర్మన్ సత్యం&మాజీ కౌన్సిలర్ భోజి రెడ్డి



కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డులో కొండపల్లి రమేష్ సన్నాఫ్ రామచంద్రం నిన్న రాత్రి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం మాజీ కౌన్సిలర్ బొజిరెడ్డి కొండపల్లి రమేష్ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పి ఎలాంటి అవసరం ఉన్నా సహాయ సహకారాలు చేయడానికి మేము ఉంటామని భరోసా కల్పించి కొండపల్లి రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుని ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తానని కల్వకుర్తి మాజీ చైర్మన్ సత్యం హామీ అలాగే కల్వకుర్తి మాజీ చైర్మన్ హెడ్మా సత్యం తరపున 5000 మాజీ కౌన్సిలర్ భోజిరెడ్డి 5000 వేల రూపాయలు ఇట్టి మొత్తాన్ని రూపాయలు 10.000 లను మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపల్లి గణేష్. మోహన్ గౌడ్. చిత్తారి సత్యం. షాంపూరి చెన్నయ్య. సత్తూరి వెంకటేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి




**– పదో తరగతి విద్యార్థులకు: ఏసీపీ మాధవి సూచన...**

**శంకరపట్నం:మార్చి02(మనవార్త ప్రతినిధి)**పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని హుజురాబాద్ ఏసీపీ మాధవి అన్నారు.శంకరపట్నం మండలం కేశవపట్నం మోడల్ స్కూల్ లో సోమవారం కేశవపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్,కస్తూర్బా గాంధీ,ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం,కృష్ణవేణి స్కూల్ లో పదో తరగతి చదివే సుమారు 204 మంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ఆదేశాల మేరకు పోలీసులు-మీకోసం అనే కార్యక్రమాన్ని కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఏసీపి మాధవి,రూరల్ సీఐ పులి వెంకట్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు.భవిష్యత్తు లక్ష్యసాధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానం,ఒత్తిడిని అధిగమించే పద్ధతులు వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు.పదో తరగతి విద్యార్థులకు ఎస్సై శేఖర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు,వాటర్ బాటిల్స్ ను ఏసీపీ మాధవి,సీఐ వెంకట్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ కే.తిరుపతి,మోటివేషన్ స్పీకర్ పీఏపీ స్వామి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకయే హోలీ పండుగ



**బెజ్జంకి,మార్చి2(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలలోని గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య ముందస్తుగా ప్రజలకు పండుగ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## రాహుల్ గాంధీ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 2 ( మన వార్త ప్రతినిధి)**వికారాబాద్ సమీపంలోని అనంతగిరి హిల్స్ లో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విపక్ష నేత, భావి భారత ప్రధాని అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్న రాహుల్ గాంధీ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు జరిగిన ఈ భేటీలో జిల్లాలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, రానున్న ఎన్నికల వ్యూహాలపై చర్చించినట్లు తెలిసింది. శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో పార్టీ పునర్నిర్మాణం, క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చిన రాహుల్ గాంధీ ని కలిసిన అనంతరం జిల్లా నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపినట్లు నాయకులు పేర్కొన్నారు.

## నర్సన్నపేట లో సీసీ కెమెరాలు ప్రారంభించిన మార్కుక్ ఎస్ ఐ.దామోదర్



**సిద్దిపేట జిల్లా, మార్చి 2, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నర్సన్నపేట గ్రామంలో శ్రీ రామాంజనేయ రైస్ మిల్ బాలనారాయణ, సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సోమవారం ప్రారంభించిన ఎస్ ఐ దామోదర్, మాజీ జడ్పీటీసీ రామచంద్రం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అన్నారు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం సహకరించిన శ్రీ రామాంజనేయ రైస్ మిల్ వాళ్ళ ని, గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని,అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల నరసయ్య,ఉప సర్పంచ్ రాంరెడ్డి,గ్రామ పంచాయతీ పాలక వర్గం, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పాపిశెట్టి రామన్న



**కల్వకుర్తి. మార్చి 2 మన వార్తా ప్రతినిధి.**తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలోశ్రీ కలికిదొన్న గోపాలస్వామి. జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. ప్రముఖ సంఘ సేవకుడు దైవసంభూతులైన మన అందరి ఆత్మీయ బంధువు సంఘసేవకర్త పాపిశెట్టి రామన్న మరియు వారి సతీమణి శ్వేత పాల్గొన్నారు.. అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని చక్రతీర్థం స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని స్వయాన తన భుజాలపై స్వామి వారి పల్లకిని మోస్తూ.. తన యొక్కధ్యాత్మికత భక్తిని చాటుకుంటూ పుణ్య గంగ స్థానానంతరం. స్వామి వారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకోవడం జరిగింది. అనంతరం గుడి ప్రాంగణం. యందు..ఏర్పాటుచేసిన ఎడ్ల బండ్ల బండలాగుడు పోటీ కార్యక్రమాలనుప్రారంభించారు.తదుపరి ఈ యొక్క కార్యక్రమాలను ఆశేష భక్తజనవాహిని. కనుల పండుగగా అందరూ ఆస్వాదిస్తూవిజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగుడి చైర్మన్ శ్రీ పట్టాభిరామ శర్మ. కృష్ణమూర్తి. శ్రీనివాసాయ గుడి సేవకులు ప్రవీణ్ కుమార్ చారి.వీరేశన్న. ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు భక్తులు మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి



**సిద్దిపేట జిల్లా, మార్చి 2, మన వార్త ప్రతినిధి** మార్కుక్ మండల్ పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు దేగల నవీన్, ఇంటి నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి,పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుకనకయ్యగౌడ్.దేగల నర్సింలు.ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ లక్ష్మణ్ .దేగల స్వామి , ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 62 అర్జీల స్వీకరణ...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 02** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 62 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37, గ్రామీణాభివృద్ధి శాఖ 7 , మున్సిపాలిటీ 5 , హౌసింగ్ 4 , ఎం .పి.డి.ఓ 2 , పంచాయతీ 2 , జిల్లా పరిషత్ , ఎలక్ట్రిసిటీ , అటవీ శాఖ , విద్య శాఖ , ఆర్.టి.సి , శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. స్టేట్ ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ , జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి , గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కె. హైమావతి...



**సిద్దిపేట జిల్లా, మార్చి 2, మన వార్త ప్రతినిధి**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లాకార్యాలయసముదాయంలోనిసమావేశమందిరంలో ప్రజలనుండిదరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 165 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు హాస్టల్లో భోజనం, వసతి ఇతరత విషయాలను పర్యవేక్షణ చేయుడానికి ఒక జిల్లా, మండల స్థాయి అధికారులనునియమిస్తున్నట్లుతెలిపారు.ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలి: ఏఐటీయుసి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 2 (మన వార్తా ప్రతినిధి )**సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణాఫర్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు కార్పొరేట్ పరిధిలోని సెక్యూరిటీ గార్డుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ అప్గ్రేడ్ అయి కార్పొరేన్ గా మారినందున తక్షణమే బి కేటగిరి వేతనాలు రోజుకు 893/-రూపాయలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత అధికారులకు,కార్మిక శాఖ అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. బి కేటగిరి వేతనాలు అమలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ప్రతి నెల 7వ తేదీలోగా వేతనాలు చెల్లించేట్లుగా చర్యలు తీసుకోవాలని,ప్రైవేట్ గార్డ్స్ అందరికీ విధి నిర్వహణకు అవసరమైన పరికరాలను కాంట్రాక్టర్ సరఫరా చేసేటట్లుగా ఎస్ అండ్ పీసీ అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.గార్డ్స్ అందరికీ ఈఎస్ఐ అమలయేటట్లుగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులతో పాటు ప్రైవేట్ గార్డ్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత



**-ప్రారంభించిన మండల ఎస్ ఐ. దామోదర్....**

**సిద్దిపేట జిల్లా, మార్చి 2, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు 1995 లో 5 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహంతీర్చేందుకు 1995 పూర్వ విద్యార్థులు వి . ఆంజనేయులు, కె. జగన్, ఈ. బాల్ నర్సయ్య,ఎస్.వెంకటేష్,కె.లాలయ్య,కె.కృష్ణ,బి.బ్రహ్మాచారి లు తమ సొంత డబ్బులతో వాటర్ ప్యూరిఫైర్నిఅందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్కుక్ మండలఎస్సైదామోదర్,పూర్వ ఉపాధ్యాయులు రాజిరెడ్డి హాజరయ్యినారు,తాగితే,మెదడుచురుకుగాపనిచేస్తుందని,పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. .ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్,వార్డు సభ్యులు పోయిల లావణ్య, ఆంజనేయులు,శ్యామ్ సుందర్,కనకయ్య,శేఖర్,విజయ,పాఠశాలప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,విశ్వేశ్వర్ రెడ్డి,వెంకట్,రాజయ్య,కృష్ణ,గౌతమి,తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు...

**-శ్రీపాదరావుకి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 02** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసశీ నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా , శాసన సభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీనాభివృద్ది అధికారి నాగిరెడ్డి , ఏ.ఓ అంజిరెడ్డి , కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి. మార్చ్ 2. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన లొట్టి నారయ్యఅనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘంఅధ్యక్షుడుసూర్యప్రకాష్ రావు సర్పంచి అయిననేని లక్ష్మమ్మ,ఐనేనిసూర్యప్రకాశరావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం3000 రూపాయలు సర్పంచి ఐనేని లక్ష్మమ్మ ఐనేని సూర్య ప్రకాష్ రావు 2000 రూపాయలు మొత్తం 5000రూపాయలుఅందించడంజరిగింది.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు,సూర్యప్రకాష్ రావు గ్రామ సర్పంచ్ ఐనేనిలక్ష్మమ్మ ,అయ్యనేని సూర్య ప్రకాష్ రావు మాజీ సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులురాజేందర్, బండి లక్ష్మయ్య నాగేంద్రం, భాషమోని గోపాల్ మోనిజానీ,సాయివెంకటయ్య చిన్నయ్య పోతనపల్లి పరుశురాములు.తదితరులు పాల్గొన్నారు

## మద్యం విక్రయిస్తే లక్ష జరిమానా పట్టిస్తే 25వేలు నజరానా...




**నార్సింగి మార్చ్2 (మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామంలో మద్యం అమ్మకాలు బెల్ట్ షాపుల నిర్వహణ పూర్తిగా నిషేధించారు.యువత భవిష్యత్తు సామాజిక ప్రశాంతత గ్రామ అభివృద్ధి కోసం బెల్టు షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.ఈ మేరకు సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ భాగ్యలక్ష్మి,ఉప సర్పంచ్ ప్రభాకర్,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో విస్తృత చర్చ అనంతరం మద్యనిషేధం తీర్మానాన్ని ఆమోదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిషేధాన్ని అమలు చేసినట్లు తెలిపారు.గ్రామంలో బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల వల్ల యువత మద్యానికి బానిసలుగా మారి కుటుంబాలలో గొడవలు పెరగడం గ్రామ శాంతి భద్రతలకు విఘాతం కలగడం లాంటి సమస్యలు తరచూ జరుగుతున్నాయని వాటి నిర్మూలన కోసం తీర్మానం చేశామని అన్నారు. గ్రామంలో మద్యం క్రయ విక్రయాల పై పూర్తి నిషేధం విధించామని, ఇక మద్యం విక్రయాలను ఉపేక్షించబోమని, తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు చేస్తే లక్ష రూపాయలు,మద్యం అమ్మే వారిని పట్టించిన వారికి 25 వేల నజరానా ఇస్తామని కూడా తీర్మానం చేశామని తెలిపారు.గ్రామ సభలో చేసిన తీర్మానాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా అతిక్రమించకూడదని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి,ఉప సర్పంచ్ ప్రభాకర్,కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యుడు షామర్తి సందీప్, ఖలీల్,మాజీ సర్పంచ్ కొండాపురం బాలరాజు గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ ఎంఎ రఫీక్, కాంగ్రెస్ నాయకుడు రాజేశ్వర్ గౌడ్,గ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి బిల్లు ఖాతాలో జామచేయండి



**వాజేడు మార్చి 2 మనవార్త** మండలంలోని జంగలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు ఘనపూర్సు నర్సు కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇల్లును నిర్మించుకుంటుంది.సోమవారం రోజున వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరులతో ఆవేదనతో మాట్లాడుతూ బెస్మెంట్ లెవల్ లో లక్ష రూపాయలు ఖాతాలో జమఅయినయని,మిగతా ఇంటి నిర్మాణం చేసుకున్నానాని అధికారులు ఇందిరమ్మ ఇండ్ల బిల్లు మంజూరు చేయుటకు జాప్యం చేస్తున్నారాని అన్నారు.ఉదయం 11 గంటల సమయంలో మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు,సిబ్బంది లేకపోవడంతో ఘనపూర్పు నర్సు విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ సెక్రటరీ,మండల అభివృద్ధి అధికారినీ,గృహ నిర్మాణ శాఖ అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇంటికి బిల్లులు మంజూరు చేయాలనీ తేలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్



**గజ్వేల్ మార్చ్ 2 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 20 వార్డులో నల్ల పోచయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించిన 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ తక్షణ సహాయంగా కొంత ఆర్థిక సహాయం అందజేసి 25 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు, మృతుని కుటుంబానికి భరోసా కల్పించి భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా మమ్మల్ని సంప్రదించాలని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భైరవ స్వామి ఆలయ భూమి సర్వే చేసి ఇవ్వండి...



**నార్సింగి, మార్చ్ 02 ( మన వార్త ప్రతినిధి)**ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ గ్రేస్ బాయి తెలిపారు.సోమవారం నార్సింగి మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతు ప్రజలదూర భారాన్ని, ప్రయాణ ఖర్చులను , సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని పై అధికారులకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు, వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేల చర్యలు చేపడతామణి సూచించారు. నేటి ప్రజావాణిలో ఒక దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేస్ బాయ్, ఎస్సై సృజన, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, మేఘన, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శేరిపల్లి సర్పంచ్ సంతోష గొండస్వామి యాదవ్ మాట్లాడుతూ గ్రామం లోని భైరవ స్వామి ఆలయ భూమి సర్వే నంబర్ 136, 21 గుంటల భూమి సర్వే చేసి ఇవ్వాలని ప్రజావాణి లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, మల్లేశం, గ్రామస్తులు కుమార్ పాల్గొన్నారు.

## డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**-మన తోటి డ్రైవర్ మరణించడం చాలా బాధాకరం....**

**-లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు....**

**గజ్వేల్ మార్చ్ 2 మన వార్త ప్రతినిధి** మన లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు అయిన మహిపాల్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ప్రజ్ఞాపూర్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సిద్దిపేట జిల్లా ములుగు గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం రూ.69,500(అరవై తొమ్మిది వేల ఐదు వందలు)అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశామని, మైపాల్ రెడ్డి మరణం వారి కుటుంబానికి లోటు అని తెలిపారు. మనలో ఒకడు మన తోటి డ్రైవర్, మన లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యుడు మరణించడం చాలా బాధాకరం విషయమని, మహిపాల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్, కోశాధికారి శ్రీనివాస్, గౌస్, శ్రీను, రవి, మధు, వెంకటేష్ గౌడ్, రమేష్, రవి, యాదగిరి, అన్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు గుర్తింపు



**– గోల్డెన్ నంది అవార్డు అందుకున్న జనపాల వినయ్ చక్రవర్తి...**

**వేములవాడ మార్చి 02 (మన వార్త )**వేములవాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, కంటి పరీక్ష నిపుణులు(ఆప్టోమెట్రిస్ట్) జనపాల వినయ్ చక్రవర్తి ప్రతిష్టాత్మకమైన 'సేవా రత్న గోల్డెన్ నంది అవార్డు-2026' అందుకున్నారు. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం (భాస్కర ఆడిటోరియం)లో ఈ పురస్కార వేడుకను ఘనంగా నిర్వహించారు.వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే ఈ పురస్కారాన్ని, మాజీ మంత్రి, ప్రముఖ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా వినయ్ చక్రవర్తి అందుకున్నారు. గత కొంతకాలంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవలు, ఉచిత కంటి ఆపరేషన్లు కార్యక్రమాల్ని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు ఈ గుర్తింపు తనపై బాధ్యతను మరింత పెంచిందని, అంధత్వ నివారణే లక్ష్యంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని వినయ్ తెలిపారు

## అంగన్వాడీ కేంద్రాలను చిన్నారుల తల్లులు సద్వినియోగం చేసుకోవాలి...



**-మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్...**

**కల్వకుర్తి. మార్చి 2. మన వార్తా ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక పదార్థాలను చిన్నారుల తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ సూచించారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి స్తానిక మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన గర్భిణీ స్త్రీలకు చిన్నారుల తల్లులకు పౌష్టిక ఆహారంతో పాటు గుడ్లు,పాలు,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా,సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ ఖాన్, మల్లికార్జున్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**-మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 02 (మన వార్త )**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికిహా 164దరఖాస్తుల రాక అర్జీలు స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల,మార్చి 2 (మన వార్త )**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 164 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 61, గృహ నిర్మాణ శాఖకు 25, జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఓకు 13 చొప్పున, సంక్షేమ శాఖకు 09, ఉపాధి కల్పన శాఖకు 08, ఎండీ సెస్ 05, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 04 చొప్పున,ఎక్సైజు శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున, పౌర సరఫరాల శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, ఆర్ అండ్ బీకి రెండు చొప్పున, జిల్లా వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి 01 చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి



**రాజన్న సిరిసిల్ల, మార్చి -02 (మన వార్త )**పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామపంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, 15 ఆర్థిక సంఘం నిధులు, ఎన్ హెచ్ ఎం, డీఎంఎఫ్టీ ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీల నిర్మాణాలు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో నిర్మాణ పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరు చేసిన మహిళా సమాఖ్య భవనాల పనులను మూడు రోజుల్లో మొదలుపెట్టాలని, ఇప్పటికే ప్రారంభించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా మహిళా సమాఖ్య భవన పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. తుది దశలో ఉన్న గ్రామపంచాయతీ, అంగన్వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా భవనాల్లో నీటి, విద్యుత్, టాయిలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. వివిధ గ్రామాల్లో ఇంకా ప్రారంభించని పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా సమస్యలను పరిష్కరించాలని, త్వరితగతిన పనులను పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తమ పరిధిలోని ఏపీవోలు, పంచాయతీరాజ్ శాఖ ఏఈలతో సమావేశం ఏర్పాటు చేయాలని, తమ మండలాలకు ఏఏ నిర్మాణాలు మంజూరయ్యాయి? వాటి ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీయాలని, పనుల పురోగతిపై సమాచారం తెలుసుకోవాలని ఆదేశించారు. తమ మండలాలలో నిర్మిస్తున్న భవనాలు, టాయిలెట్లు ఇతర అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఏమైనా సమస్య ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఆయా శాఖల జిల్లా అధికారులు సమీక్షించాలని, వాటి పురోగతిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, ఎంపీడీవోలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు



**-హోలీ పండుగ ఎందుకు జరుపుకుంటారు?**

**-మన వార్త నిజామాబాద్ ఆర్ సి రిపోర్టర్ పి. సుధాకర్**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) మార్చి 2** హోలీ పండుగ ఎందుకు జరుపుకుంటారు? (వివరణ)హోలీ హిందువుల ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఇది ఆనందం, ఐక్యత మరియు చెడుపై మంచి విజయం సూచించే పండుగ. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకుంటారు. 1) ప్రహ్లాదుడు హోలికా కథ పురాణాల ప్రకారం, ప్రహ్లాదుడు అనే బాలుడు విష్ణుభక్తుడు. అతని తండ్రి హిరణ్యకశిపుడు తనను దేవుడిగా పూజించాలని ఆజ్ఞాపించాడు. కానీ ప్రహ్లాదుడు విష్ణునే భక్తితో ఆరాధించాడు. దాంతో కోపగించిన హిరణ్యకశిపుడు తన చెల్లెలు హోలికా సహాయంతో ప్రహ్లాదుడిని అగ్నిలో వేయించాడు. హోలికాకు అగ్ని తగలదనే వరం ఉన్నప్పటికీ, దేవుని కృపతో ప్రహ్లాదుడు రక్షించబడ్డాడు, హోలికా దహనమైంది. ఈ సంఘటనను గుర్తు చేసుకుంటూ హోలికా దహనం చేస్తారు. ఇది చెడుపై మంచి గెలిచిన సూచకం. 2) రంగుల పండుగ హోలీని "రంగుల పండుగ" అని కూడా అంటారు. ఈ రోజు ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకుంటారు. ఇది స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందిస్తుంది. పాత మనస్పర్థలు మరిచి కొత్తగా ప్రారంభం చేసుకోవాలని సూచిస్తుంది. 3) వసంత ఋతువు ఆరంభం హోలీ వసంతకాల ప్రారంభాన్ని సూచిస్తుంది. పంటలు పండే కాలం మొదలవుతుందనే ఆనందంతో రైతులు ఈ పండుగను జరుపుకుంటారు. ముగింపు హోలీ పండుగ మనకు మంచి మార్గంలో నడవాలని, చెడును దూరం చేయాలని, ప్రేమతో మరియు ఆనందంతో జీవించాలని సందేశం ఇస్తుంది.

## విధులకు గైర్హాజర్ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్న పట్టించుకొని వ్యవస్యాధికారిపై ప్రజావాణిలో ఫిర్యాదు




**వీణవంక, మార్చి 03 (మనవార్త):**వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని పలు గ్రామాల్లోని ఎరువుల విక్రయదారులు అధిక ధరలకు విక్రయిస్తున్న, రైతులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా, విధులకు గైర్హాజర్ అవుతూ చుట్టపు చూపుగా హాజరవుతున్న వీణవంక మండల వ్యవసాయ అధికారి గణేష్ పై వీణవంక గ్రామ రైతులు నీల శ్రీనివాస్, కంకల సంతోష్, కూచనపల్లి గణేష్ ,కుమార స్వామి, రెడ్డిరాజుల సంపత్ లు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు.. కొన్ని సంవత్సరాలుగా చుట్టపు చూపుగా విధులకు హాజరవుతూ రైతులు సమస్యలపై దరఖాస్తు చేసుకొన్న పరిష్కరించకుండా ఇబ్బందులకు గురిచేసేవాడని పేర్కొన్నారు. ఎరువుల వ్యాపారులు డి ఎ పి 1350 రూపాయలుంటే 1450 రూపాయలు అమ్ముతున్నారని, అదే విధంగా యూరియాను మద్దతు ధర కాకుండా బస్తాలు 300 రూపాయాలు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యపు సమాధానం, ఫోన్ ఎత్తకపోవడం, ఆఫీసు కు వెళ్ళిన దొరకక పోవడము లేదని ఇతని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆగ్రోస్ రైతు కేంద్రం, ఎరువుల దుకాణాలపై కలెక్టర్ కు ఫిర్యాదు...ప్రభుత్వ ఆధీనం లో నడిపిస్తున్న ఆగ్రోస్ సేవా కేంద్రం ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా, మండలంలో ఏ ఒక్క ఎరువుల వ్యాపారి రైతులు కు ఎలాంటి రశీదు ఇవ్వకుండా, స్టాక్ పట్టిక, ధరల పట్టికలు ఏర్పాటు చేయకుండా తన ఇష్టం వచ్చినట్లు కొనసాగించిన దీనిపై వ్యవసాయాధికారి ఫిర్యాదు చేసిన మీ దిక్కున్న చోట చెప్పుకొండి అంటూ సమాధానం ఇవ్వడంతో రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు రైతులు వివరించారు. ఏదిఎమైనప్పటికీ రైతుల నుండి అధిక ధరలు వసూలు చేస్తున్న షాపు యజమానులపై, షాపులపై ఫిర్యాదు చేసిన పట్టించుకొని వ్యవసాయ అధికారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో వేడుకున్నారు.

## బీరప్పగడ్డలో పూర్తి కాని రోడ్లపై ప్రజావాణిలో ఫిర్యాదు రాచకొండ శివకుమార్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 2, మనవార్త.**ఉప్పల్ సర్కిల్ లోని బీరప్పగడ్డ డివిజన్‌లో రెండు నెలల క్రితం ప్రారంభించిన రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక నివాసితులతో కలిసి రాచకొండ శివకుమార్ జీహెచ్‌ఎంసీ ఉప్పల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. అనంతరం రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ "ప్రజల పన్నులతో చేపట్టిన అభివృద్ధి పనులను మధ్యలో వదిలేయడం నిర్లక్ష్యం. వెంటనే పనులు పునఃప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలి. లేదంటే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతాము" అని హెచ్చరించారు. ప్రజా సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ, ప్రాంత అభివృద్ధి కోసం తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ, గుంతల వల్ల ప్రమాదాలు పెరిగాయని, గుంతలో నీరు నిలవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలిపారు. అధికారులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాచకొండ శివకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బిజెపి వైస్ ప్రెసిడెంట్ పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్, నరసింహ, మల్లేష్, సాయికుమార్,కత్తి ప్రవీణ్, మద్దూరి శివ, వంశీ, కార్తీక్ రెడ్డి, పవన్, జద్సన్, కాశి, చరణ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ‘టాక్సిక్’ నుంచి తొలి గీతం విడుదల




**బెంగళూరు** కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘టాక్సిక్’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జాతీయ పురస్కార విజేత దర్శకురాలు గీతూ మోహన్ దాస్ రూపొందిస్తున్న ఈ చిత్రం యష్ నట జీవితంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందనే విశ్వాసం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవల విడుదలైన తొలి చూపు చిత్రంపై ఆసక్తిని అమాంతం పెంచగా, తాజాగా ఈ చిత్రంలోని తొలి గీతం ‘తబాహి’ను చిత్రబృందం శ్రవణ రూపంలో విడుదల చేసింది. దృశ్య రూపంలో గీతం విడుదల కాలేదన్న నిరాశ అభిమానుల్లో కొంత ఉన్నప్పటికీ, స్వరరచన మాత్రం విశేష స్పందన అందుకుంటోంది. ఈ గీతాన్ని దేశవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేశారు. తెలుగులో ప్రముఖ గేయరచయిత రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు విశాల్ మిశ్రా స్వరపరచి స్వయంగా ఆలపించారు. యాక్షన్ తత్వం, భావోద్వేగ స్వరపాళ్లు మేళవించిన ఈ గీతం చిత్ర స్వరయాత్రకు బలమైన ఆరంభమని సంగీతాభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో యష్‌కు జోడీగా కియారా అద్వానీ నటిస్తుండగా, కీలక పాత్రల్లో నయనతార, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, టోవినో థామస్ తదితరులు నటిస్తున్నారు. ఈ విశాల తారాగణం చిత్రంపై అంచనాలను మరింతగా పెంచుతోంది. కేవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ వ్యయ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది. యష్ నటించిన ‘కేజీఎఫ్’ శ్రేణి తర్వాత వస్తున్న చిత్రం కావడంతో దేశవ్యాప్తంగా వాణిజ్య వర్గాలు కూడా ప్రత్యేక దృష్టి సారించాయి. యాక్షన్, భావోద్వేగం, శైలీ సమర్పణ మేళవించిన ఈ చిత్రం భారతీయ చిత్రసీమలో మరో సంచలనం సృష్టిస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి ‘తబాహి’ గీతంతో ‘టాక్సిక్’ స్వరప్రయాణం ప్రారంభమైందని చెప్పాలి.

# అదే 97 పరుగులు గంభీర్ ఇన్నింగ్స్‌ను గుర్తు చేసిన సంజు



**న్యూఢిల్లీ** టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరుకుంటున్న వేళ దేశవ్యాప్తంగా సంజు పేరు మార్మోగుతోంది. విండీస్‌పై అతడు ఆడిన అద్భుత ఇన్నింగ్స్ అభిమానులను ఉర్రూతలూగించింది. 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో చేసిన 97 పరుగులు జట్టును విజయపథంలో నడిపించాయి. ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సంజు శాంసన్ కీలక సమయంలో తన ప్రతిభను నిరూపించుకుని జట్టుకు ఎంత అవసరమో చాటి చెప్పాడు. దాదాపు పదకొండేళ్ల కెరీర్‌లో అవకాశాలు వచ్చినా రాకపోయినా ఆత్మవిశ్వాసం కోల్పోని సంజు, చావో రేవో మ్యాచ్‌లో తానేంటో చూపించాడు. అతడు చేసిన 97 పరుగులు ఇప్పుడు అభిమానులకు మరో చారిత్రాత్మక ఇన్నింగ్స్‌ను గుర్తు చేస్తున్నాయి. అది 2011 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో గౌతమ్ గంభీర్ ఆడిన 97 పరుగుల ఇన్నింగ్స్. శ్రీలంకపై జరిగిన ఆ తుది పోరులో గంభీర్ క్రీజులో నిలబడి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. సెంచరీకి మూడు పరుగుల దూరంలో అవుట్ అయినప్పటికీ అతడి పోరాటం లేకపోతే భారత్ విజయం సాధించేదా అన్న ప్రశ్న ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. ఆ మ్యాచ్‌లో చివరికి ఎంఎస్ ధోనీ కొట్టిన ఆ సిక్స్ భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయం అయింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత భారత్‌కు రెండో వన్డే ప్రపంచకప్ అందించిన ఆ షాట్ ఎప్పటికీ అభిమానుల హృదయాల్లో నిలిచిపోతుంది. అయితే గంభీర్ ఆడిన 97 పరుగుల ఇన్నింగ్స్‌కు తగిన గుర్తింపు రాలేదనే అభిప్రాయం చాలామందిలో ఉంది. పెరీరా బౌలింగ్‌లో అవుట్ అయిన గంభీర్ సెంచరీ కోల్పోయినా, జట్టును నిలబెట్టిన స్థిరమైన ఆటతీరుతో విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు సంజు కూడా అదే సంఖ్యను తాకడం విశేషంగా మారింది. సెంచరీ కాకపోయినా ఆ 97 పరుగులే మ్యాచ్‌ను మలుపుతిప్పాయి. తుది దశకు చేరుకున్న ఈ టోర్నీలో సంజు ఇన్నింగ్స్ జట్టుకు అపారమైన ఆత్మవిశ్వాసం ఇచ్చింది. అభిమానులు ఇద్దరి ఇన్నింగ్స్‌లను పోలుస్తూ సామాజిక మాధ్యమాల్లో చర్చలు జరుపుతున్నారు. సెంచరీలు మాత్రమే కాదు, కీలక సమయంలో చేసిన పరుగులే అసలు విలువైనవని ఈ రెండు ఇన్నింగ్స్‌లు మరోసారి చాటిచెప్పాయి. 2011లో గంభీర్ 97 లేకపోతే ప్రపంచకప్ కల సాకారం అయ్యేదా? నేడు సంజు 97 లేకపోతే జట్టు మరో దశకు చేరుకునేదా? అన్న ప్రశ్నలు ఇప్పుడు అభిమానుల మనసుల్లో మార్మోగుతున్నాయి. క్రికెట్‌లో సంఖ్యలు కేవలం గణాంకాలే అయినప్పటికీ, కొన్ని సంఖ్యలు మాత్రం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటాయని ఈ 97 పరుగులు మళ్లీ నిరూపించాయి.

# ఉగాదికి ‘విశ్వంభర’ ప్రత్యేక చూపు




**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘విశ్వంభర’పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ‘బింబిసార’తో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు వశిష్ట ఈ సామాజిక ఫాంటసీ చిత్రాన్ని తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ వ్యయంతో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి అందిస్తుండగా, ఛాయాగ్రహణ బాధ్యతలను చోటా కె. నాయుడు నిర్వహిస్తున్నారు. దృశ్యపరంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం అత్యాధునిక సాంకేతికతతో రూపుదిద్దుకుంటోంది. చిత్రీకరణ పూర్తయినప్పటికీ ‘విశ్వంభర’ విడుదల కొంతకాలంగా వాయిదా పడుతోంది. ప్రధాన కారణం దృశ్య ప్రభావాల పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. అత్యున్నత స్థాయి కంప్యూటర్ సృష్టి దృశ్యాలు అవసరం కావడంతో ఎక్కడా రాజీ పడకుండా చిత్రబృందం సమయం తీసుకుంటోంది. తొలి చూపులోని కొన్ని గ్రాఫిక్స్‌పై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన విమర్శలను పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగుదల పనులు చేపట్టినట్లు సమాచారం. ఈ చిత్రంలో దృశ్య ప్రభావాల కోసం దాదాపు 75 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఉగాది సందర్భంగా ‘విశ్వంభర’ ప్రత్యేక చూపును విడుదల చేయాలని చిత్రబృందం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సందర్భంలో అధికారిక విడుదల తేదీని ప్రకటించే అవకాశముందనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే తొలి చూపుతో మంచి ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం, కొత్త చూపుతో అంచనాలను మరింత పెంచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. కథ విషయానికి వస్తే, ‘విశ్వంభర’ పద్నాలుగు లోకా భావన చుట్టూ తిరిగే ఫాంటసీ సాహసగాథగా ఉండబోతుందనే ప్రచారం వినిపిస్తోంది. పౌరాణికంగా పేర్కొనే పై లోకాలు, కింది లోకాల నేపథ్యంలో కథ సాగుతూ, వాటికి మించిన ‘విశ్వంభర’ అనే ప్రత్యేక లోకాన్ని చేరుకోవడానికి నాయకుడు చేసే సాహస యాత్ర ప్రధానాంశంగా ఉంటుందని సమాచారం. ఈ కథాంశం అభిమానుల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ఓ ప్రచార కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ నాటక ప్రదర్శన ముందస్తు చిత్రదర్శనం ఇప్పటికే సిద్ధంగా ఉందని తెలిపారు. తొలి చూపుతో పోలిస్తే ఈ చిత్రదర్శనం పూర్తిగా భిన్నంగా, ఆశ్చర్యపరిచే అనుభూతిని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది.

# పాక్ ఫైనలే నాకు ఫేవరెట్ రోహిత్



**ముంబై** భారత్ పాకిస్థాన్ పోరాటాల గురించి మాట్లాడితే తనకు ముందుగా గుర్తుకు వచ్చేది 2007 టీ20 ప్రపంచకప్ ఫైనలేనని భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేర్కొన్నాడు. పాకిస్థాన్‌తో ఆడిన ఎన్నో మ్యాచ్‌లలో ఆ ఫైనల్‌ను ఏదీ అధిగమించలేదని స్పష్టం చేశాడు. 2026 టీ20 ప్రపంచకప్‌కు రాయబారిగా వ్యవహరిస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశాడు. 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌ను ఓడించి టైటిల్ గెలుచుకుంది. ఆ విజయానుభూతి తనకు ఇప్పటికీ ప్రత్యేకమని రోహిత్ వెల్లడించాడు. అదే టోర్నీలో లీగ్ దశలో జరిగిన మ్యాచ్ బౌల్ అవుట్‌తో ముగిసిందని, ఆ పోరాటం కూడా ఎంతో ఉత్కంఠభరితంగా సాగిందని గుర్తుచేశాడు. ఆ రెండు మ్యాచ్‌లు తన కెరీర్‌లో మధుర జ్ఞాపకాలుగా నిలిచాయని పేర్కొన్నాడు. అలాగే 2022 టీ20 ప్రపంచకప్‌లో మెల్బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌ను కూడా రోహిత్ ప్రస్తావించాడు. ఆ మ్యాచ్‌లో తాను త్వరగా అవుట్ అయ్యానని, తరువాత డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చుని తీవ్ర ఉద్వేగానికి లోనయ్యానని తెలిపాడు. మైదానంలో ఉండకపోయినా జట్టు కోసం ఆతృతగా ఎదురుచూడడం చాలా కష్టమని అన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగగా ఒక దశలో 31 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో విరాట్ కోహ్లి ఆడిన అద్భుత ఇన్నింగ్స్ మ్యాచ్‌ను మలుపుతిప్పింది. ఓడిపోయే స్థితి నుంచి జట్టును గెలిపించిన కోహ్లి ప్రదర్శన క్రికెట్ చరిత్రలో నిలిచిపోతుందని రోహిత్ ప్రశంసించాడు. ప్రపంచకప్ లాంటి పెద్ద వేదికపై అలాంటి విజయం సాధించడం చాలా ప్రత్యేకమని అభివర్ణించాడు. ఇటీవలే టీ20 ఫార్మాట్ నుంచి విరమణ ప్రకటించిన రోహిత్, తాను ఆడిన ప్రతి అంతర్జాతీయ మ్యాచ్‌కు ముందు టెన్షన్ అనుభవించేవాడినని వెల్లడించాడు. ఆ టెన్షనే తనలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనే ఉత్సాహాన్ని నింపేదని చెప్పాడు. ఆటగాడిగా మైదానంలో అడుగుపెట్టిన ప్రతిసారీ గెలవాలనే తపనతోనే ఆడానని, అదే తన విజయాలకు కారణమైందని రోహిత్ వ్యాఖ్యానించాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com

# ప్రకృతి రంగులతో హోలీ ఆడుదాం

**ఎల్కతుర్తి, మార్చి 03 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని ఫ్రెష్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, మిత్రులు మరియు స్థానిక ప్రజలందరూ కలిసి హోలీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని నిర్ణయించారు. రంగుల పండుగగా పేరుగాంచిన హోలీ మనలో స్నేహభావం, ఐక్యత మరియు ఆనందాన్ని పెంపొందించే పవిత్రమైన వేడుక. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి సంతోషంగా జరుపుకునే ఈ పండుగ భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ సురక్షితంగా, పరస్పర గౌరవంతో రంగులు ఆడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని క్లబ్ ప్రతినిధులు కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ హోలీ పండుగ అందరికీ ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులు తీసుకురావాలని ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు.

# హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం..



**జమ్మికుంట/సహుజూరాబాద్, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):**ఎల్ఐసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఎఈ సందర్భంగా ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి. సమ్మయ్య మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు సమాజ సేవలో ముందుండడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం చైర్‌పర్సన్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఆఫీసర్ బి. హాలు, సెక్రటరీ ఆర్. కుమార్, అసోసియేషన్ సిబ్బంది మేకల ప్రేంకుమార్, ఎమ్. వివేక్, వి. కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే ఎల్ఐసి ఏజెంట్లు ఎమ్. శ్రీనివాస్, భాస్కర్, ఏ. శ్రీనివాస్, స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి




**-ఎస్సై:-శేఖర్ రెడ్డి....**

**శంకరపట్నం:మార్చి02(మనవార్త ప్రతినిధి)**హోలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇష్టం లేని వారిపై బలవంతంగా రంగులు పూయడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, పాదచారులు మరియు వాహనాలపై రంగులు చల్లడం చేయరాదని హెచ్చరించారు. రసాయన రంగులకు బదులుగా సహజ రంగులు వాడాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, రోడ్లపై బైక్‌లతో న్యూసెన్స్ చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కుంటలు, చెరువుల వద్దకు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగను సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.

# దళితబంధు నిధులు మంజూరు చేయాలి..



**- కలెక్టర్ కు వినతి...**

**జమ్మికుంట, మార్చి 02( మన వార్త ప్రతినిధి):**దళితబంధు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దళితబంధు సాధన సమితి హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా దళితబంధు పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని అన్నారు. రెండు నెలలు గడిచినా గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభించడం లేదు. సుమారు 5200 లబ్ధిదారులు ఉండగా 10 నెలల సమయలో కేవలం 1200 మందికి మాత్రమే మంజూరు చేశారు మిగిలిన 5000 కుటుంబాలకు రెండవ విడత మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో రోడ్డెక్కి అనేక నిరసన కార్యక్రమాలు చేస్తేనే ప్రభుత్వం స్పందించిందని చెప్పారు. మళ్లీ రోడ్డెక్కి పోరాటం చేస్తేనే ప్రభుత్వం స్పందిస్తుందశీటే మళ్లీ రోడ్డు ఎక్కడానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో హుజురాబాద్ దళితబంధు లబ్ధిదారులతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్, సరిగొమ్ముల విజయ్, జీడి అరుణ, బండారి ప్రశాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలి..



**-. కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు...**

**కరీంనగర్,మార్చి 02( మన వార్త ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ డైరీని కలెక్టర్ కు అందించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాదె కరుణాకర్ రావు, నరేందుల ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం..



**జమ్మికుంట, మార్చి 02( మన వార్త ప్రతినిధి):** కేశవపూర్ అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు నూతన కౌన్సిలర్ శ్రీమంతశీ చేశారు. కేంద్రంలో ఆంగన్ వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ సోమవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా 15 వ వార్డు కేశావాపూర్ నూతన కౌన్సిలర్ మౌనిక అనిల్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌస్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో 15 వ వార్డ్ కేశవపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మౌనిక - అనిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరి సురేష్, అంగన్ వాడి టీచర్ శివభారతి, హెల్పర్ సునీత మరియు తల్లి, తండ్రులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యోదయా పాఠశాల 33 వ వార్షికోత్సవం..



**జమ్మికుంట, మార్చి 02( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని విద్యోదయ స్కూల్ 33వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని మాట్లాడుతూ విద్యోదయ స్కూల్ అంటే పేద విద్యార్థుల స్కూల్ అని తెలిపారు. ఏబూషి రామస్వామి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించి ఉన్నతస్థాయికి చేరుకునేలా సహకరించారని తెలిపారు. విద్యోదయ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత, విద్యోదయ స్కూల్ చైర్మన్ ఎబూషి ఆర్యన్ కౌశిక్, డైరెక్టర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..



**జమ్మికుంట, మార్చి 02( మన వార్త ప్రతినిధి):**అక్రమంగా అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకున్నట్లు పట్టణ సీఐ తెలిపారు. జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన ఓర్సు మనోహర్, కాసుల చేరాలు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా సోమవారం పట్టణంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు కొత్తపల్లి లో ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

# బంగారం దూసుకుపోయింది...



**హైదరాబాద్** మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. అమెరికా□ఇజ్రాయెల్ దాడులు, వాటికి ప్రతిగా ఇరాన్ చర్యలతో అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తులవైపు మళ్లడంతో బంగారం ధరలు వరుసగా రికార్డు స్థాయిలను తాకుతున్నాయి. కేవలం రెండు రోజుల్లోనే పసిడి ధరలు ₹1,500కు పైగా ఎగబాకడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 5,320 డాలర్లకు పైగా కొనసాగుతోంది. ఇటీవల ఇది 5,200 డాలర్ల వద్ద ఉండగా, గత వారాల్లో 4,700 డాలర్ల స్థాయి నుంచి క్రమంగా పెరిగింది. వెండి ధర ఔన్సుకు 92.70 డాలర్లకు పైగా ట్రేడవుతోంది. రూపాయి మారకం విలువ డాలర్‌కు ₹91 వద్ద ఉండటంతో దేశీయ మార్కెట్లో ధరల పెరుగుదల మరింత వేగం అందుకుంది. అంతర్జాతీయ ధోరణి ప్రభావంతో హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు ₹1,73,090 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు ₹1,58,660 వద్ద ఉంది. వెండి ధర కిలోకు ₹3,25,000కు చేరింది. రెండు రోజుల్లో సుమారు ₹30,000 పెరుగుదల నమోదైంది. భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నంతకాలం బంగారం వంటి సురక్షిత పెట్టుబడులపై డిమాండ్ పెరిగే అవకాశముందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ధరలు ఇప్పటికే అత్యధిక స్థాయిలో ఉండటంతో కొనుగోలుదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.